# కోకిల

-పెరుమాండ్ల శ్రీదేవి జ్ఞానేశ్వర్

'మనోహర్' ఎంత అందమైన పేరు. పేరుకు తగినట్టుగానే అందమైన రూపం. ఆరడుగుల ఎత్తు, ఎత్తుకు తగిన పర్సనాలిటీ, నొక్కుల జుత్తు, ఏ అమ్మాయి మనసునైనా కలవరపరిచే చురుకైన చూపుతో, గ్రీకు రాకుమారిడిలా ఉండే మనోహర్ అంటే మా కాలేజీ అమ్మాయిలకి చెప్పలేనంత క్రేజ్.

ఒక అందమే కాదు, చదువులోను ఆఖరికి స్పోర్ట్స్‌లోనూ అతనిదే పైచేయి. అలాంటి అందమైన తెలివైన అబ్బాయితో స్నేహాన్ని ఏ ఆడపిల్లయినా కోరుకుంటుంది. మా కాలేజీ అమ్మాయిలు అతని స్నేహం కోసం అర్రులు చాచేవారు.

బిడియం ఉన్న అమ్మాయిలయితే అతని "హలో" అనే పిలుపు కోసం, కాస్త భయం లేని అమ్మాయిలయితే అతనికి షేక్‌హేండ్ ఇవ్వడం కోసం, ఫాస్ట్ నేచర్ ఉన్న అమ్మాయిలయితే "హాయ్ హాండ్సమ్" అని అతని భుజం మీద చరవటం కోసమే కాలేజీకి వచ్చే వారంటే అది నిజమే. ఇక సంకోచం, బిడియం ఉన్న అమ్మాయిలయితే అతన్ని ఆమడదూరం నుండే చూసి సంతోషించేవారు.

వారిలో నేనూ ఒకదాన్ని. నాకూ అందరిలాగే అతనితో మాట్లాడాలని, కరచాలనం చేయాలని ఉంటుంది. కానీ అంత సాహసం ఎప్పుడూ చేయలేదు.

అందుకు కారణం మొదటి నుండీ నేను అలవర్చుకున్న రిజర్వ్‌డ్‌నెస్ కావచ్చు. లేదా నేను అందంగా ఉండననే గిల్టీ ఫీలింగ్ కావచ్చు. నిజమే. మనోహర్ చుట్టూ తిరుగాడే అమ్మాయిలు చాలా అందమైన వాళ్లు. మరికొందరు సామాన్యమైన అందమైనా కలిగి ఉన్నారు. వాళ్లతో పోలిస్తే నాది అందమే కాదు.

నా తల్లిదండ్రులు నాకు కోకిల అని ఎందుకు పేరు పెట్టారో గానీ నా రంగు అలాగే ఉంటుంది. నా గొంతు కూడా అలాగే ఉంటుంది. నాకున్న ఎస్సెట్ అల్లా నా తీయనైన గొంతు మాత్రమే.

అందుకే నేను మనోహర్‌తో స్నేహాన్ని చేయాలని, అతని స్నేహాన్ని ఆశించాలని నేను కోరుకోలేదు.

ఆ రోజు మా కాలేజీలో "కాలేజీ డే". అంతా పండగ వాతావరణంలా ఉంది. ప్రిన్సిపాల్‌గారు కొంత మంది చురుకైన అబ్బాయిలను పిలిచి వారికి ఏయే పనులు చేయాలో పురమాయించాడు.

వాళ్లు మిగతా కొంత మంది స్టూడెంట్స్‌ని "బాచెస్"గా చేసుకుని, ఎవరికి వారే "ప్రోగ్రామ్స్"ని సక్సెస్ చేసి మంచి పేరు కొట్టేయాలని, హీరోలమయిపోవాలని ఆరాటపడుతూ హడావుడిగా తిరుగుతున్నారు.

ఆ రోజు క్లాసెస్ ఏమీ జరగదని తెలుసు. అయినా ఆ పండగ వాతావరణాన్ని చూడాలని ఉదయంపూట కాలేజీకి వచ్చాను. కానీ, నా స్నేహితులు ఎవ్వరూ నాకు అందుబాటులో లేరు ఆ రోజు.

ఒకరు ఫాన్సీ షోలో, ఒకరు నాటకంలో, ఒకరు డాన్స్ గ్రూప్‌లో పాల్గొంటూ ఆ రిహార్సల్స్‌లో బిజీగా ఉన్నారు. ఫలితంగా నేను ఒక్కదాన్నే మిగిలిపోయాను కాలేజీలో.

ఒకసారి కాలేజంతా చుట్టి వచ్చాను. ఇంకా అక్కడ ఏం చేయాలో తోచలేదు. ఇంటికి వెళ్లి సాయంత్రం ప్రోగ్రామ్ స్టార్ట్ అయ్యే సమయానికి తిరిగి వద్దామనుకుని కాలేజీ గేట్ వైపు నడక సాగించాను.

ఇంతలోనే వెనక నుండి "కోకిలగారు" అన్న పిలుపు.

తల దించుకుని నడుస్తున్న నాకు ఒక్కసారిగా హార్ట్ బీట్ పెరిగిపోయింది ఆ పిలుపుతో. ఎందుకంటే ఆ పిలుపు మనోహర్‌ది కాబట్టి.

గుండె వేగంగా కొట్టుకుంటుంటే వెనక్కి తిరిగి చూశాను. నిజమే "మనోహర్". నా వైపు పరిగెత్తుకుంటూ వస్తున్నాడు.

నాకు ఆశ్చర్యమనిపించింది. నేను ఆశ్చర్యం నుండి తేరుకునే లోపే అతను నా ఎదురుగా వచ్చి ఆయాసపడుతూ ఆగిపోయాడు.

"ఏం కోకిలగారూ. మీ నడకే ఇంత ఫాస్ట్‌గా ఉంటే ఇక మీరు పరిగెత్తితే "బుల్లెట్" ట్రైన్ కూడా మిమ్మల్ని అందుకోలేదేమో" అన్నాడు మనోహర్ కాస్త రొప్పుతూ.

అతని మాటలకి ఒకింత సిగ్గుపడ్డాను.

"అవునండీ, మీరు ఎందుకు "సాంగ్స్ కాంపిటీషన్"లో పాల్గొనడం లేదు" అడిగాడు తనే.

నేను ఇంకా ఆశ్చర్యం నుండి తేరుకోలేదు. అతనేమిటి నాతో మాట్లాడ్డమేమిటి. ఇంకా అది కలో, నిజమో నాకు అర్థం కావడం లేదు.

"ఏవండీ మిమ్మల్నే. పదండి అలా వెళుతూ మాట్లాడుకుందాము" అని నడవసాగాడు. నేను అతన్ని అనుసరించాను కానీ, ఇంకా నాకు ఆశ్చర్యమే అనిపిస్తుంది.

"నా ప్రశ్నకి సమాధానం చెప్పలేదు మీరు. ఎందుకు పాడటం లేదు" అడిగాడు.

"కారణమేమీ లేదు. ఎందుకో పాడాలనిపించలేదు. అంతే" సమాధానమయితే ఇచ్చాను కానీ, అతని పక్క ఆవిధంగా నడవడం, నా మనసును ఏదో తెలీని ప్రకంపనకు గురిచేస్తుంది.

"ఇది మరీ బాగుందండి. మీ మటుకు మీరు పాడాలనిపించడం లేదని మానేస్తే మీ పాటల్ని అభిమానించే మాలాంటి అభిమానుల మాటేమి" అన్నాడు.

ఆ మాటతో నా మనసు దూదిపింజంలా గాలిలో తేలిపోయింది.

"నిజం చెప్పమంటారా కోకిల గారూ. నాకు సంగీతమంటే మొదటి నుండి ఇష్టం. మొదటిసారి మీ పాట విన్నప్పటి నుండి నేను మీ గానమంటే ఇష్టం పెంచుకున్నాను. ఎప్పటి నుండో మీతో మాట్లాడాలని అనుకుంటున్నాను. కానీ ఎవరో తరిమినట్టుగా పరిగెత్తుకెళ్లే మిమ్మల్ని చూసి సంకోచించాను. కానీ ఈ రోజు మీరు పాడడం లేదని తెలిసి బాధ పడ్డాను.

ఎలాగయినా మీతో పాడించాలని, మీ పాట విని ఆనందించాలని ఇలా మీతో మాట్లాడుతున్నాను. నా మాట కాదనరుగా" కాసేపు ఆగాడు మనో

హర్.

నాకు మాత్రం మనసు కళ్లెం లేకుండా పరిగెత్తుతూనే ఉంది.

గ్రీకువీరుడి లాంటి అబ్బాయి కోసం కాలేజీ అమ్మాయిలంతా పిచ్చిగా అతని చుట్టూ తిరుగుతుంటే అతను మాత్రం పనిగట్టుకుని నా దగ్గరికి వచ్చి నేను మీ అభిమానిని అని చెపుతుంటే ఏ ఆడపిల్ల మనసు గర్వపడదు.

"మీరేం మాట్లాడరేంటి. తప్పకుండా పాడతారుగా".

"లే...లేదు. నే...ను ప్రాక్టీసు చేసుకోలేదు" తడబడుతూ అన్నాను.

ఆ మాటతో నడుస్తున్న మనోహర్ ఒక్కసారిగా ఆగిపోయాడు.

"మీరు పాడాలి. మీ పాటని అభిమానించే నా కోసం మీరు తప్పకుండా పాడాలి. పాడుతున్నారు" అని వెనుతిరిగి చూడకుండా వెళ్లిపోయాడు.

నాకు ఇంకా ఆశ్చర్యమేసింది. అతని చనువుకి, అధికారానికి. ఆలోచిస్తూనే ఇంటికి చేరుకున్నాను. ఇంట్లో ఎవరితోనూ ఏమీ మాట్లాడకుండా మంచం మీద బోర్లా పడుకుండి పోయాను.

కళ్లు మూసినా తెరిచినా ఇంకా జరిగిన సంఘటనే నా కళ్లముందు కదులుతుంది.

"మనోహర్"

ఆడపిల్లలు అందమైన కలల రూపం, అమ్మాయిలు పిచ్చిగా ఆరాధించే కాలేజీ హీరో. అలాంటివాడు నా దగ్గరికి వచ్చి మాట్లాడటం తలచుకుంటేనే మనసుకు ఎంతో హాయిగా ఉంది.


ఇన్నాళ్లు అతనితో మాట్లాడే అందమైన అమ్మాయిలను చూస్తే అంతర్లీనంగా నాకు కాస్త జలసీ ఉండేది.

ప్రతీరోజూ కాలేజీలో ఏదో గిల్టీ ఫీలింగ్‌తో ఉండే నాకు ఈ రోజు మాత్రం చాలా సంతృప్తిగా ఉంది.

నాలో ఏ ఆకర్షణ లేనిదే అతను నాతో పరిచయం పెంచుకోవాలనుకోడు కదా. మంచం మీద నుండి లేచి వెళ్లి అద్దంలో మొహం చూసుకున్నాను.

రోజూ కనిపించని అందమేదో నా మొహంలో కనిపించింది ఈ రోజు.


ఇవే కళ్లు. ఇదే ముక్కు, ఇవే పెదవులు, ఇదే నలుపురంగు నిన్నటి వరకు ఏ అందం, ఆకర్షణ లేకుండా కనిపించేవి. కానీ ఈ రోజు నాలోనూ ఏదో అందం కనిపిస్తోంది.ఇంతకీ పాట పాడాలా వాద్దా? ఎటూ నిర్ణయించుకోలేకపోయాను. ఎదురుగా ఉన్న పాటల డైరీని చేతిలోకి తీసుకున్నాను. దానిని తన్మయత్వంతో హృదయానికి





## యుక్తా యుక్తి

సినిమా ఇండస్ట్రీలో జయాపజయాలు తారల మనఃస్థితిపై ప్రభావం చూపిస్తాయి. 'పైసా...' చిత్రం బాక్సాఫీస్ దగ్గర ఫెయిలంది కదా నీవు బాధపడడం లేదా?' అని యుక్తాని అడిగితే అలాంటిదేం లేదంటోంది. 'నేను అనుకున్నట్టుగా ఆ చిత్రం రాలేదు. అందుకని ఆ చిత్రం విజయం గురించి ఏమీ ఆలోచించలేదు' అంటోంది. తన చేతిలో ఇప్పుడు నాలుగు హిందీ చిత్రాలు, మరికొన్ని విదేశీ చిత్రాల ఆఫర్లు ఉన్నాయని చెప్పే యుక్తాకి అన్నిరకాల క్యారెక్టర్లు చేయాలని ఉందిట. తనలో ఉన్న టాలెంట్‌ని పెంచుకునేందుకు యాక్టింగ్ అకాడమీలో చేరాలనుకుంటున్నానని కూడా చెబుతోంది. ఈ కోర్సు చేసి వస్తే మరిన్ని అవకాశాల్ని చేజిక్కుంచుకోవచ్చని భావిస్తోంది. చూద్దాం.




హత్తుకున్నాను.

మళ్లీ మనసులో ఆలోచనల తరంగాలు. నేను ఎక్కువగా ఆలోచిస్తున్నానేమో.

అతను నా పాటనే అభిమానిస్తున్నానన్నాడు గానీ నన్ను కాదుగా.

ఆ మాటకే ఎందుకు మనసు ఇలా పరిగెత్తుతుంది. ఈ ఆలోచనలు ఎటు దారి తీస్తాయి.

ఒక్కసారి తల విదిల్చాను.

'మైగాడ్' నా మనసు ఆధీనం తప్పుతుంది. దానికి ఎలాగైనా కళ్లెం వేయాలి. పాడకూడదని నిర్ణయించుకుని పాటల డైరీని ఎక్కడి నుండి తీశానో అక్కడే ఉంచేశాను.

"కోకిల" అన్నం తిందువుగానీ రా" అమ్మ పిలుపు.

అపుడు గానీ నాకు తెలీలేదు. నేను అంతవరకు అన్నం తినలేదని.

కాలేజీ నుండి వస్తూనే-

"అమ్మా అన్నం పెట్టు. ఆకలవుతుంది అని హడావుడి చేసే నేను ఈ రోజు అసలు ఆకలి సంగతే గుర్తుకు రాలేదు.

"కోకిలా నిన్నే" మళ్లీ పిలుపు.

"స్నానం చేసి వస్తానమ్మా" బదులిచ్చాను.

ఇక మనోహర్ గురించిన ఆలోచనలు మానేయాలని గట్టిగా నిర్ణయించుకుని బాత్‌రూమ్ కేసి నడిచాను.

***

సాయంత్రం ఆరు గంటలు.

కాలేజంతా సీతాకోకచిలుకల్లా తయారై వచ్చిన అమ్మాయిలతో కళకళలాడుతోంది.

హాలంతా సందడి సందడిగా ఉంది.

ముఖ్య అతిథులు ఉపన్యాసాలు ముగించి తమకు కేటాయించిన స్థానాలలో కూర్చున్నారు.

సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

ముందుగా "ఫ్యాన్సీ షో" ఎనౌన్స్ జరిగింది.

అందరూ ఒక్కొక్కరుగా వచ్చి తమ అభినయాన్ని ప్రదర్శించి వెళుతున్నారు.

చివరగా పిచ్చి అమ్మాయి గెటప్‌లో వచ్చింది ఒక [illegible]. ప్రేమించి, మోసపోయి గుండె పగిలి, మనసు చెదిరిన పిచ్చిదానిలా అద్భుతంగా నటించింది.

తనకిచ్చింది ఐదు నిమిషాల సమయమే అయినా, ఆ కాస్త సమయంలోనే ఎంతో చక్కగా నటించింది.

ఇంతవరకు మీ ముందు పిచ్చి అమ్మాయిలా నటించింది సౌమ్య బి.కామ్ ఫైనలియర్. ఎనౌన్స్‌మెంట్ విని షాక్ అయ్యాను.

సౌమ్య నా బెస్ట్ ఫ్రెండ్. ఏమాత్రం పోల్చుకోలేకపోయాను.

ఎంత బాగా నటించింది. మెచ్చుకోకుండా ఉండలేకపోయాను.

"ఇపుడు పాటల పోటీ కార్యక్రమం.

ఈ పాటల పోటీలో ముందుగా వస్తున్నవారు మిస్ కోకిల".

ఎనౌన్స్‌మెంట్ కాగానే మనోహర్ కోసం వెతికాయి నా కళ్లు.

కానీ ఎక్కడా అతను కనపడలేదు. అతని గురించి వెతుకుతూనే వెళ్లి మైక్ ముందు నిలుచున్నాను.

ఓ క్షణం కళ్లు మూసుకుని పాడటం మొదలుపెట్టాను.

నాకు ఇష్టమైన అన్నమయ్య కీర్తన "పిడికిట తలంబ్రాల పెళ్లి కూతురూ".

నా పాట అయిపోయేంతవరకు హాలంతా మెస్మరైజ్ చేసినట్టుగా ఉండిపోయింది.

పాట అయిపోగానే హాలంతా కరతాళ ధ్వనులతో మారుమ్రోగింది.

మరి నా పాటకున్న క్రేజ్ అలాంటిది.

స్టేజ్ దిగుతూ వద్దనుకుంటూనే మనోహర్ కోసం వెతికాయి నా కళ్లు. కానీ ఎక్కడా అతను కనిపించలేదు.

అసలు నేను ముందు పాడకూడదనే నిర్ణయించుకున్నాను.

కానీ ఆ తరువాత పాడకుండా ఉండలేకపోయాను.

'నేను పాడనని చెప్పేసరికి బాధపడి రాలేదేమో'?

ఆ ఆలోచన రాగానే ఇక ఒక్క క్షణం అక్కడ ఉండాలనిపించలేదు.

అసహనంగా ఇక అక్కడి నుండి ఇంటికి వెళ్లామని ఆడిటోరియం నుండి బయటకి వచ్చి కాలేజీ గేట్ వైపు నడక సాగించాను.

ఇంతలోనే "కోకిల" అన్న పిలుపు మనోహర్‌ది.

నా గుండె వేగం పెరిగింది.

ఆ పిలుపుతో వెనక్కి తిరిగి చూశాను. ఒక్కసారిగా నా గుండె లయ తప్పింది.

ఎదురుగా మనోహర్ మన్మథుడి వేషంలో అద్భుతమైన అందంతో వెలిగిపోతున్నాడు. నేను రెప్పవేయడం కూడా మరిచిపోయాను.

"నా కోసం పాట పాడినందుకు చాలా థాంక్స్

కోకిల. అవునూ అపుడే వెళ్లిపోతున్నారేం నా ప్రోగ్రామ్ చూడరా'' అన్నాడు.

"మీ ప్రోగ్రామా'' ప్రశ్నార్థకంగా అడిగాను.

"అవును నేనూ కాలేజీ బ్యూటీ అర్చన రతీమన్మథులుగా నటిస్తున్నాము. నేను ఇపుడు ఆ మేకప్ లోనే ఉన్నాను'' అన్నాడు.

"కాలేజీ బ్యూటీ'' అనగానే నా మనసు చివుక్కుమంది.

"నేను ఇంత కష్టపడి నటిస్తుంటే మీరు చూడక పోతే ఎలా''

"నేను చూడకపోతేనేం, అందరూ చూస్తారుగా'' అన్నాను.

"భలే వారే అందరూ, మీరూ ఒకటేనా'' నవ్వాడు.

ఆ మాట నాకు భలే సంతృప్తినిచ్చింది. ఇంతలోనే "రతీ మన్మథులు'' ప్రోగ్రామ్ ఎనౌన్స్‌మెంట్ వినిపించింది.

"పదండి వెళ్దాం. నా ప్రోగ్రామప్ చూద్దురు గానీ'' అన్నాడు.

నేను అతనిని అనుసరించాను.

ఆడిటోరియంలోకి ఎంటర్ అయ్యేప్పుడు హఠాత్తుగా అన్నాడు-

"చాలా థాంక్స్ కోకిల'' అని.

"ఎందుకని'' అడిగాను.

"ప్రోగ్రామ్స్ స్టార్ట్ అయిన దగ్గర నుంచి మీ కళ్లు నా కోసమే వెతుకుతున్నాయి. నేను అంతా మేకప్ రూమ్‌లో నుండి గమనిస్తూనే ఉన్నాను'' అన్నాడు.

దాంతో నా తల సిగ్గుతో వాలిపోయింది.

***

రోజు రోజుకీ మనోహర్‌కీ, నాకూ మధ్య సాన్నిహిత్యం పెరుగుతూంది.

నేను ఎంత అవైడ్ చెయ్యాలనుకున్నా మనోహర్ నన్ను వదలడం లేదు.

ఎవరి మీదా చూపించని ఇంట్రెస్ట్ నా మీద చూపిస్తున్నాడు.

అతని వెంట పడే అమ్మాయిలను పట్టించుకోకుండా నాతో మాట్లాడటాన్ని ఇష్టపడుతున్నాడు.

మా మధ్య ఏదో ఉందని అప్పటికే కాలేజీలో గుసగుసలు మొదలయ్యాయి.

అమ్మాయిలంతా నా వైపు అసూయగా చూడసాగారు.

ఒకరోజు అదే చెప్పాను మనోహర్‌తో. అందరూ మన మధ్య ఏదో ఉందనుకుంటున్నారు.

"లేకపోతే కదా లేదనుకోవడానికి'' నవ్వుతూ అన్నాడు.

"అంటే'' అన్నాను.

ఆ మాటతో మనోహర్ నా కళ్లలోకి సూటిగా చూడవా.

"నిజం చెప్పు కోకిల. మన మధ్య ఏదీ లేదా. ఉందీ అంటే అది ప్రేమ కాదంటావా'' అన్నాడు.

ఆ మాటలతో నా మనస్సు వరద గోదావరిలా పరుగులు పెట్టింది.

అతనితో స్నేహమే అదృష్టమనుకుంటే ప్రేమిస్తున్నానంటున్నాడు.

"కాలేజీలో ఇంతమంది అందమైన అమ్మాయిలు ఉంటే, నన్నే ఎందుకు ప్రేమించావని నేను అడగొచ్చు.

కానీ కోకిల! నేను బాహ్య సౌందర్యం కంటే మానసిక సౌందర్యానికి ఎక్కువ విలువ ఇస్తాను'' అన్నాడు.

ఇక ఆ రోజు తరువాత నేనెపుడు మనోహర్ మీద ఎలాంటి అనుమానాలు, సందేహాలు పెట్టుకోలేదు.

మనోహర్ లాంటి అబ్బాయి ప్రేమిస్తున్నాడంటే రిజెక్ట్ చేసేంత మూర్ఖత్వం ఏ ఆడపిల్ల చేయదు. నా విషయంలోనూ అదే జరిగింది.

నా ఊహల్లో, కలల్లో, మాటల్లో, పాటల్లో నిదురలో మెలకువలో అంతా...మనోహరే నిండిపోయాడు.

ఎవరు ఏమనుకున్నా నేను లెక్క చేయను. 'మనోహర్ నా వాడు' అనే నిజం చాలు నాకు.

ఇంతకు ముందు నిద్రపట్టకుంటే అమ్మ ఒళ్లో తల పెట్టుకునేదాన్ని.

అమ్మ ప్రేమగా తల నిమురుతుంటే హాయిగా నిద్రపట్టేది.

కానీ ఇపుడు నిదురపోని రాత్రుల్లే ఎక్కువ. అయినా అమ్మ దగ్గరికి వెళ్లడం లేదు. కారణం మనోహర్ తలంపులు.


వెన్నెల వెదజల్లే పున్నమి రాత్రుల్లో డాబా పైన చెల్లెలితో అష్టాచెమ్మా, చెస్, క్యారమ్స్ ఆడేదాన్ని. ఇపుడు ఆ ఆటలేవీ లేవు.

"అక్కా నీవు ఎందుకు నాతో సరిగా మాట్లడటం లేదు ఈ మధ్య. నాతో ఆడటం కూడా లేదు. ఎందుకు అక్కా'' చెల్లెలి అభ్యర్థన.

"కోకిల'' అని అమ్మ ఒక్కసారి పిలిచేసరికి "ఏంటమ్మా'' అని పరిగెత్తుకెళ్లే దాన్ని.

ఇపుడు పది సార్లు పిలిచినా నా నుండి సమాధానం శూన్యం.


"ఏమయిందే నీకు'' అని అమ్మ విసుగు.





## పెరుగుతో మైగ్రెయిన్ దూరం

పెరుగులో ఉండే బాక్టీరియా మైగ్రెయిన్‌ని కలిగించే పలురకాల బాక్టీరియాలను శరీరం నుండి తరిమికొడుతుంది. ఇటలీ లోని మిలన్ యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు 130 మంది మైగ్రెయిన్ పేషెంట్లపై జరిపిన పరిశోధనలలో యాంటీబయాటిక్స్‌తో పాటు పెరుగునూ తీసుకున్న వాళ్లలో 30 శాతం వరకు మైగ్రెయిన్ తగ్గుముఖం పట్టినట్టు, కేవలం యాంటీ బయాటిక్స్ మాత్రమే తీసుకునే వాళ్లలో మైగ్రెయిన్ యథాతథంగా ఉన్నట్టు గమనించారు. కాబట్టి మైగ్రెయిన్ బాధితులు ప్రతీరోజూ తప్పనిసరిగా ఓ కప్పు పెరుగు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

– కవిత







## కెరీర్‌గ్రాఫ్

అభిషేక్‌కి ఇపుడు ఏ సినిమాలు చేయాలో అర్థం కావడంలేదట. కుటుంబకథా చిత్రాలు ఇప్పుడు బాగా విజయవంతం అవుతుండడంతో యాక్షన్ చిత్రాల్లో నటించడానికి ఎవ్వరూ సుముఖంగా ఉండడంలేదు. వారసత్వం ప్రభావంతో విజయాలు సాధించడం కొంతమందికే సాధ్యం. బిగ్‌బి అమితాబ్‌బచ్చన్ తనయుడు అభిషేక్‌బచ్చన్ సినీరంగంలో తండ్రికి తగ్గ తనయుడిగా నిరూపించుకోవాలని తహతహలాడుతున్నాడు. తాజాగా అతను నటించిన 'మై ప్రేమ్‌కీ దీవానీ హూ' చిత్రం హిట్ కావడంతో అందరినుంచీ ప్రశంసలందుకుంటున్నాడు. తనలో మంచి నటుడు ఉన్నా కాలం కలిసి రావడం లేదంటూ వాపోతున్నాడు. ఈ ఏడాది ఏడు సినిమాల్లో నటిస్తున్న అభిషేక్‌కి సూరజ్ భరజాత్య చిత్రం మంచి స్ఫూర్తినిచ్చిందనే చెప్పాలి. కొత్త ప్రాజెక్టులన్నీ పూర్తయితే కానీ అతని కెరీర్ గ్రాఫ్‌ని సరిగా అంచనా వేయలేమేమో!

రోజూ కాసేపయినా నాన్నతో మాట్లాడేదాన్ని. ఇపుడు అది కూడా లేదు. అసలు నాన్నకు కనిపించడం కూడా తగ్గిపోయింది.

"కోకిలేమిటి ఈ మధ్య కంటికి కూడా కనపడడం లేదు.

అవునూ ఎగ్జామ్స్ వస్తున్నాయి కదూ టైమ్ వేస్ట్ చేయకుండా చదువుతుందేమో. దానిని బాగా చదువుకోనివ్వు. ఏ పనీ చెప్పకు" నాన్న నా తరఫున అమ్మకు చేసే సిఫార్సు.

ఇవేవీ పట్టించుకునే స్థితిలో నేను లేను. ఇంట్లో పరిస్థితి ఇలా ఉంటే కాలేజీలో పరిస్థితి మరోలా ఉంది.

నేను మనోహర్ ధ్యాసలో పడిపోయి నా స్నేహితులను పట్టించుకోకపోయేసరికి వాళ్లు నాకు దూరమైపోయారు.

అయినా నేను బాధపడలేదు.

మనోహర్ సహచర్యం కంటే స్నేహితులు నాకు ఎక్కువ కాదనుకున్నాను కాబట్టి. అమ్మాయిలంతా "నాలో ఏం చూసి అతను నన్ను ప్రేమించాడా అని" తలలు పట్టుకున్నారు.

ఇక కాలేజీ బ్యూటీ అర్చన అయితే నాపై విపరీతంగా పగ పెంచుకుంది.

అంతవరకు మనోహరే తన వెంట పడాలని బెట్టు చేసిన ఆమె ఆ మెట్టు దిగి ఎలాగయినా మనోహర్‌ని ఆకర్షించాలని, అతనిని ట్రాప్ చేయాలని ప్రయత్నాలు ముమ్మరం చేసింది.

కానీ మనోహర్ అవేవీ పట్టించుకోకుండా నాతో ఎప్పటిలాగే ఉంటున్నాడు.

నాకు మాత్రం చాలా ఆనందంగా ఉంది. ఇన్నాళ్లూ అందంగా లేదని గిల్టీ ఫీలింగ్‌తో ఉన్న నాకు ఈ పరిస్థితులు చాలా సంతృప్తినిచ్చాయి.

ఇలా నా ప్రపంచమే మనోహర్ అయిన సమయంలో "సౌమ్య" నన్ను హెచ్చరించింది.

"కోకిల దారి తప్పుతున్నావు" అని.

నేను పట్టించుకోలేదు. నా మీద అసూయతో అలా అంటుందని, మనోహర్‌ని, నన్ను విడదీయాలని చూస్తుందని ఆలోచించి సౌమ్యను కూడా నేను అవైడ్ చేశాను. ఫలితంగా సౌమ్య కూడా దూరమైంది.

ప్రస్తుతం నాకంటూ ఉన్న మనిషి ఈ ప్రపంచంలో మనోహర్ ఒక్కడే.

ఇది ప్రస్తుత నా మానసిక పరిస్థితిని బట్టి నా అభిప్రాయం.

***

ఒకసారి ఉన్నట్టుండి నాకో చిలిపి ఆలోచన కలిగింది.

అది మనోహర్ నిజమైన అందం చూడాలని.

నీట్‌గా డ్రస్ అప్ అయి టక్ చేసుకుని ఉంటే కనిపించే అందం కాకుండా, చెదిరిన జుట్టుతో... నిర్లక్ష్యంగా చేసుకున్న డ్రస్‌అప్‌లో ఏ విధంగా ఉంటాడో చూడాలనే తుంటరి ఆలోచన కలిగింది నాకు.

అందుకే ఒకసారి స్పెషల్ క్లాస్ అని ఇంటి నుండి తొందరగా బయలుదేరి మనోహర్ రూమ్‌కి వెళ్లాను.

కానీ, డైరెక్ట్‌గా తలుపు కొట్టకుండా ఇంట్లో తను ఏ విధంగా ఉంటాడో చూడాలని నెమ్మదిగా కిటికీ వైపు చేరుకున్నాను.

లోపలి నుండి మనోహర్, అతని ఫ్రెండ్స్‌వి మాటలు వినిపిస్తున్నాయి.

ఆ మాటలలో నా పేరు వినిపించడంతో ఆసక్తిగా అనిపించి అలాగే ఉండి వినసాగాను.

"ఏరా, నీ వెంట ఇంతమంది అమ్మాయిలు పడుతుంటే, నీవేంట్రా ఆ కాకి వెంట పడుతున్నావు. అంత బాగా నచ్చిందిరా నీకా కోకిల" ఒక ఫ్రెండ్ అంటున్నాడు.

"కొంపదీసి ఆమెను నిజంగానే ప్రేమిస్తున్నావా ఏమిటి" మరో ఫ్రెండ్ ప్రశ్న.

"ప్రేమా, దోమా, జస్ట్ ఫర్ ఫన్ అండ్ ఎంజాయ్" మనోహర్ విలాసంగా సమాధానమిచ్చాడు.

ఆ సమాధానం వినగానే ఉలిక్కిపడ్డాను నేను. "ఇదేమిటి ఇలా మాట్లాడుతున్నాడు. మనోహరేనా" కిటికీలో నుండి తొంగి చూశాను.

సందేహం లేదు మనోహరే. ఫ్రెండ్స్ మధ్య విలాసంగా కూర్చుని నిర్లక్ష్యంగా నవ్వుతున్నాడు.

"ఎంజాయ్ చేయటానికి ఆ నల్ల అమ్మాయే దొరికింది రా"


"అదే కదరా వెరైటీ. నా చుట్టూ తిరిగే అమ్మాయిలు కేవలం నా అందం చూసి వెంట పడుతున్నారు.

అదే నా కంటే అందగాడు ఇంకెవరయినా కనిపిస్తే అతని వెంట కూడా పడతారు. కానీ కోకిల అలా కాదు. నన్ను నన్నుగా ప్రేమిస్తుంది. అదీ కూడా నిజంగా ప్రేమిస్తుంది. కానీ నేను ప్రేమించను.

నేను ప్రేమించకుండా నటిస్తూ ఆమె నిజమైన ప్రేమను ఎంజాయ్ చేస్తాను.

కాలేజీ అమ్మాయిలంతా మాకా అదృష్టం దక్కలేదని బాధపడతారు.

నా ప్రక్కన దిష్టిబొమ్మలా ఉన్న "కోకిల"ను చూసి ఆమెను చులకనగా చూస్తారు. నన్నో త్యాగపురుషునిలా చూస్తారు. ఐ వాంట్ టు ఎంజాయ్ దట్‌వన్ ఆల్సో".



మనోహర్ చెపుతూనే ఉన్నాడు. అతని ఫ్రెండ్సంతా విరగబడి నవ్వుకుంటూ వింటున్నారు. నాకు మాత్రం కాళ్ల క్రింద భూమి కంపించినట్టుగా ఉంది.

అతని ఒక్కొక్క మాట శరాఘాతంలా తాకి గుండెను ఛిద్రం చేస్తున్నాయి.

"మరో విషయం.

మన కాలేజీ బ్యూటీ అర్చన వాళ్ల నాన్న పెద్ద బిజినెస్ మాగ్నెట్.

దాన్ని కనుక నేను ట్రాప్ చేయగలిగితే జీవితంలో వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం ఉండదు.

కానీ ఇన్నాళ్లు అది బెట్టు చేసింది.

నేనే దాని వెంట కుక్కలా తిరగాలనుకుంది. కానీ నేను దాన్ని నిర్లక్ష్యం చేసి కోకిల వెంట పడేసరికి భరించలేక నా వెనకాల పిచ్చి దానిలా తిరుగుతూంది ఇపుడు.

"అయితే నీ ఫ్యూచర్ ప్లాన్ కోకిలను వదిలించుకుని నెమ్మదిగా అర్చనతో సెటిల్ అయి లగ్జరీ లైఫ్ ఎంజాయ్ చేస్తానంటావు అంతేనా''.

"అదే కదరా నా ప్లాన్''

"మరి కోకిల ఊరుకుంటుందంటావా'' ఒకరి సందేహం.

"ఊరుకోక ఏం చేస్తుందిరా. ఇంతకు ముందు బి.కామ్ సౌమ్య మాత్రం ఏం చేసింది. అల్లరి చేస్తే పోయేది వాళ్ల పరువే అని వాళ్లకు మాత్రం తెలీదా ఏంటి.

కానీ, ఈ వెరైటీని ఇలా కొంతకాలం ఎంజాయ్ చేయనీయండి'' అన్నాడు.

"సౌమ్య'' పేరు వినగానే నేను ఉలిక్కి పడ్డాను. అంటే ఇతని సైకో మెంటాలిటీకి అమ్మాయిలను మానసికంగా వేధించి పొందే పైశాచికానందానికి నాకంటే ముందుగా సౌమ్య బలయిందా. మైగాడ్. ఎంత దారుణం.

ఆ రోజు సౌమ్య స్టేజీ మీద పిచ్చిదానిలా నటించింది. ఆమె మానసిక పరిస్థితినే నన్నమాట. అందుకే ప్రతి క్షణం నన్ను హెచ్చరించింది. కాని నేను....''

నాకు తల తిరిగిపోతుంది.

ఇన్నాళ్లు నేను ప్రేమించింది ఇలాంటి మనిషినా. అందమైన రూపం వెనక ఇంత రాక్షసత్వం దాగి ఉంటుందా.

ఇటువంటి మనిషి కోసమా నేను అందరినీ దూరం చేసుకుని మానసికంగా ఒంటరిగా మిగిలిపోయింది.

ఎలా ఇంటికి వచ్చానో నాకే అర్థం కాలేదు.

"ఇపుడు నా పరిస్థితి ఏమిటి?

సౌమ్యలాగే నేను మానసికంగా కుమిలిపోవాలా. అతను నన్ను వదిలించుకున్నాక అందరూ నన్ను జాలిగా చూస్తుంటే భరించాలా.

లేదు నేను అలా బాధపడకూడదు.

నా దారిలోకి వచ్చి నన్ను ట్రాప్ చేసి, తల్లిదండ్రులకి, చెల్లెలకి, స్నేహితులకి అందరికీ నన్ను దూరం చేసాడు.

నన్ను మానసికంగా ఏకాకిని చేసి నా స్నేహంతో నా ప్రేమతో నా మనసుతో నా జీవితంతో ఆటాడుకున్న అతన్ని అలాగే వదిలేస్తే ఇంకా ఎంతమంది అమ్మాయిల కలల్ని ఛిద్రం చేస్తాడో''.

ఆ ఆలోచన రాగానే ఒక్క ఉదుటున లేచి తయారయ్యి కాలేజీకి బయలుదేరాను.

నిన్నటి దాకా కాలేజీకి వస్తున్నానంటే నాలో రకరకాల ఫీలింగ్స్ ఉండేవి. ఈ రోజు అవేవీ లేవు.

ఆత్మస్థైర్యంతో, ధైర్యంగా తల ఎత్తుకుని కాలేజీలోకి అడుగు పెట్టాను.

నేను వెళుతుంటే ఎదురుగా మనోహర్ వచ్చాడు-

"హలో కోకిల'' అనుకుంటూ.

దూరం నుండి కాలేజీ బ్యూటీ అర్చన తన ఫ్రెండ్స్‌తో నిలబడి ఇటువైపే చూస్తుంది ఉక్రోషంగా.

నేను అదేదీ గమనించనట్టే మనోహర్ పిలుపును పట్టించుకోనట్టే ముందుకు వెళ్లిపోయాను.

మనోహర్ ముందు కాస్త ఆశ్చర్యపోయి ఆ తరువాత తేరుకుని-

"హలో... కోకిల నిన్నే'' అంటూ వెనక నుండి వేగంగా వచ్చి నా భుజంమీద చేయి వేశాడు.

అంతే...

మరుక్షణం నా ఎడమచేయి మనోహర్ కుడి చెంపను బలంగా తాకింది.

ఊహించని ఈ సంఘటనతో దూరంగా ఉండి చూస్తున్న అర్చన కొయ్యబారిపోయింది.

మనోహర్ అయితే దిమ్మ తిరిగిపోయాడు.

భద్రకాళిలా ఉన్న నన్ను చూసి అవాక్కయిపోయి చూస్తుండిపోయాడు.

"బికేర్‌ఫుల్'' అని చూపుడు వేలితో వార్నింగ్ ఇచ్చి అక్కడి నుండి కదిలాను.

ఒక మగాడి చేతిలో మోసపోయి అందరి అవమానాలు భరించే హీన పరిస్థితి నుండి ముందుగానే తప్పించుకుని నా వ్యక్తిత్వాన్ని కాపాడుకునే అవకాశం ఇచ్చినందుకు ఆ భగవంతుడికి కృతజ్ఞతలు చెప్పుకుంటూ చెదరని ఆత్మవిశ్వాసంతో ముందుకి కదిలాను. ★



## ఎలా ఏడ్చారు?

"మీరు వెంకటరాయుడు సినిమా క్లైమాక్స్‌లో చాలా అద్భుతంగా భోరుభోరున ఏడ్చారు. ఎలా నటించగలిగారు?'' అడిగాడు విలేకరి హీరోని.

"సినిమాను తల్చుకున్నానంతే'' ఠక్కున చెప్పాడు హీరో.

## ఎందుకుంటాం?

"హలో మూర్తీ! ఈ రోజు ఆఫీసుకెళ్లలేదా ఏం?''

"వెళ్లానే? ఏం?''

"మరి 12 గంటలకొకసారి, 3 గంటలకొకసారి ఫోన్ చేశానే. ఎవరూ పలకలేదేంటి?''

"లంచవర్లో చేస్తే వుంటాంగానీ ఆఫీసు టైంలో చేస్తే సీట్లో ఎందుకుంటాం?''

-కె. రాజేశ్వరి (విజయవాడ)



